సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 20, డిసెంబర్ 2023 పేజీలు - 8

# మంత్రి కోమటిరెడ్డిని కలిసిన శ్రీ జడల పార్వతి రామలింగేశ్వర దేవాలయం సిబ్బంది



నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ : నార్కట్‌పల్లి మండలం చెరువు గట్టు గ్రామం శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం సిబ్బంది రోడ్డు భవనాలు, సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డినీ ఆయన స్వగృహంలో కలిసి ఆలయ సిబ్బంది శాల్వతో సత్కరించి రామలింగేశ్వర స్వామి చిత్రపటం స్వామివారి ప్రసాదమును అందజేశారు. మంత్రి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని తెలిపారు. మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి మిగతా 2లో

# బియ్యం ధరలకు రెక్కలు....

- తక్కువ మోతాదులో ధాన్యం దిగుబడులు
- క్వింటాకు 8 వందల వరకు పెరిగిన ధర
- లబోదిబోమంటున్న సామాన్యులు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు తగ్గించాలని డిమాండ్





నల్లగొండ జిల్లా బ్యూరో

వర్షాభావ పరిస్థితులు... సాగర్‌ఎడమ కాల్వకు తక్కువ మొత్తంలో సాగు జలాలు, తుఫాను ప్రభావం ఇలా ధాన్యం దిగుబడులు తక్కువ అవ్వడంతో బియ్య ధరలకు రెక్కలు వచ్చాయి. బిపిటి బియ్యం ధరలు అమాంతంగా పెరిగి ఆకాశన్నంటుతున్నాయి. ధరలు గరిష్టంగా రూపాయలు 800 లకు పైబడి పెరిగాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధరలు ఒక్కసారిగా పెరిగాయి. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు లబోదిబో మంటున్నారు. వానాకాలంలో రైతులు జిల్లాలో వరి సాగు తగ్గించారు. ప్రస్తుతం క్వింటా బిపిటి రకం బియ్యానికి మార్కెట్ రూపాయలు 5000 ధర పలుకుతుంది. అదే విధంగా రా బియ్యం క్వింటాకు రూపాయలు 4700 డిమాండ్ ఉంది. సాగర్ ఎడమ కాల్వ నీరు విడుదల కాకపోవడంతో పాటు వర్షాభావ పరిస్థితులు, తుఫాను కారణంగా ఈ ఏడాది పంట ఎక్కువగా దెబ్బతినడంతో దిగుబడి అమాంతంగా తగ్గింది. దీంతో బియ్యం ధరలపై పడిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. గత నెలలో 4200లకు అమ్మిన బియ్యం ధర అమాంతంగా 5000 లకు పెరిగింది. గత ఖరీఫ్‌లో వరి దాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారు. దీంతో రైతులు ఈ సారి ఎక్కువగా పత్తి పంట సేద్యం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి సాగు అంత ఆశా జనకంగా లేదు. పంట దిగుబడులు తగ్గాయి. రైతులు ఎక్కువగా పత్తి పంట వేసేందుకు మొగ్గు చూపడంతోనే నల్లగొండ ఉమ్మడి జిల్లాలో వరి ధాన్యం దిగుబడులు తగ్గాయి. దీంతో బియ్యం ధరలకు రెక్కలు వచ్చాయి. బిపిటి పాత బియ్యానికి 5500 ల రూపాయల ధర పలకడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పాత, కొత్త బియ్యానికి కేవలం 500 రూపాయల తేడాతో వ్యాపారులు విక్రయిస్తున్నారు. బియ్యం ధరలు ఒక్కసారిగా పెరగడం ఏంటని ప్రజలు ప్రశ్నించడంతో వరి దిగుబడులు తక్కువ వచ్చాయని, అందుకే ధరలు పెరిగాయని రైస్ మర్చంట్ వ్యాపారులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వరి దాన్యం పండించే నల్లగొండ జిల్లాలో వరి సేద్యం తక్కువ వేయడంతో బియ్యం ధరలకు రెక్కలు వచ్చాయి. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ కింద హాలియా, నిడమనూరు, ముకుందాపురం, త్రిపురారం, మిర్యాలగూడ, శెట్టిపాలెం తోపాటు హుజూర్‌నగర్, కోదాడ, నడిగూడెం తోపాటు నకిరేకల్ మూసీ ప్రాజెక్టు కింద రైతులు అత్యధికంగా వరి వేస్తారు. మూసీ పరివాహక ప్రాంతం అంతా వరి సేద్యం చేస్తారు. అలాంటిది ఈ సంవత్సరం వరి సేద్యం తగ్గించడంతో బియ్యం ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పాటు వ్యాపారులందరూ కుమ్మక్కై బియ్యం ధరలను పెంచుతున్నారని, ప్రజలు ఆరోపిస్తున్నారు. కిలో బియ్యం ధర 60,70 పెట్టి కొనాలంటే పేద ప్రజలకు ఇబ్బంది. పేద ప్రజలు రోజు చేసే కష్టంలో సగం డబ్బులు బియ్యానికే సరిపోతున్నాయి. బియ్యం ధరలు ఇలా ఉంటే ఇక నూనె, పప్పులతో పాటు ఇతర సరుకులు కూరగాయలు ఎలా కొనాలని....? పిల్లల చదువులు ఎలా సాగుతాయి, ఎలా బ్రతకాలి అనే ఆందోళనలో ప్రజలు ఉన్నారు. ఒకప్పుడు కిలో బియ్యం ధర చాలా తక్కువ ధరలో ఉండి అందుబాటులో ఉండేవి ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావు. ఇప్పుడు బియ్యం ధరలు చుక్కలను చూపిస్తున్నాయి. ప్రస్తుతం 25 కేజీల బియ్యం ధర 1500 పై మాటే, ఇంకా బియ్యం ధరలు రోజురోజు మరింత పెరుగుతాయని వ్యాపారులంటున్నారు.పెరుగుతున్న బియ్యం ధరలతో పేద ప్రజలకు రోజురోజు ఇబ్బందే. పెరుగుతున్న ధరలను వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలని పేద ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 247 సర్వే నెంబరులో ఎలాంటి భూదాన భూమి లేదు

- రైతు జక్కుల వెంకటయ్య - పరిశీలిస్తామన్న ఎమ్మార్వో శంషుద్దీన్ - మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి
- రియాల్టర్ శ్రీశైలం యాదవ్ అవస్తవాలు ప్రచురించడం తగదు : వెంకటయ్య





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల పరిధిలోని కురుమేడు గ్రామానికి చెందిన జక్కుల వెంకటయ్య కుటుంబ సభ్యులు తన తండ్రి జక్కుల రాములు పేరు మీద పట్టా భూమిని తమ ఐదుగురు అన్నదమ్ములు సర్వేనెంబర్ 247లో ఉన్న రెండెకరాల 23 గుంటల భూమిని వారి పేరు మీద పట్టా చేయించుకున్నారు. అట్టి భూమిని మా కుటుంబ సభ్యులు అవసరాల నిమిత్తము అందరం కలిసి విక్రయించామని రైతు జక్కుల వెంకటయ్య తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెంకటయ్య మా భూమిలో ఎలాంటి భూదాన భూమి లేదని ఆయన అన్నారు.. సంబంధించిన పత్రాలు అన్ని మా దగ్గర ఉన్నాయని ,మా దగ్గర తీసుకున్న వ్యక్తి ప్లాట్లు విక్రయించారని ,కొన్న వ్యక్తులు ఎలాంటి అపోవాల్ పొందొద్దని ఆయన అన్నారు. మా నాన్న వాకిటి. వెంకటయ్య దగ్గర భూమి కొనుగోలు చేశారని వారు అన్నారు. ఒక పేపర్ లో వచ్చిన వార్త నిజం కాదని, దానిపై మీకు ఏమన్నా అభ్యంతరం ఉంటే తహసిల్దార్ ఆఫీస్ లో సంప్రదించవచ్చని వారు అన్నారు. ప్లాట్లు కొన్నవారు ఇలాంటి అపోహ పడవద్దు అని వారు కోరారు. భూమి కొన్న యజమాని శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ 1954 నుంచి ఈ సంవత్సర వరకు సంబంధించిన అన్ని పత్రాలు మా దగ్గర ఉన్నాయని, కొంతమంది వ్యక్తులు దుష్ప్రచారం చేయడం తగదని, దీనిపై ఎమ్మార్వో ఆఫీస్‌లో దరఖాస్తు ఇచ్చామని అన్నారు. గతంలో ముగ్గురు వ్యక్తులు భూమి కొన్నారని, హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి దగ్గర నేను భూమి కొన్నానని, తర్వాత వెంచర్ చేశానని ఆయన అన్నారు. భూదాన బోర్డు నుంచి కూడా పత్రాలు తెప్పించామని అందులో కూడా ఎక్కడ 247 సర్వే లో భూదాన భూమి లేదని, హైదరాబాద్ సీసీ ఎల్ ఏ నుంచి సంబంధించిన పత్రాలు తీసుకున్నామని, అందులో కూడా ఎలాంటి భూదాన భూమి లేదని అధికారులు తెలిపారని వారు అన్నారు. ఇట్టి భూములు వెంచర్ కు కావలసిన నాలా అనుమతులు ఉండబట్టే డిటిసిపి లేఔట్ వచ్చిందని, న్యాయబద్ధంగా, చట్ట ప్రకారమే ప్లాట్లు విక్రయించామని రియాల్టర్ గుండెబోయిన శ్రీశైలం యాదవ్ అన్నారు. ఒక పత్రికలో వచ్చిన వార్తను చూసి ప్లాట్లు కొన్నవారు భయానికి గురవుతున్నారని, మేము చట్టబద్ధంగా డిటిసిపి లేఔట్ తీసుకున్నామని, దీనికి ప్లాట్లు కొన్నవారు ఎవరు భయపడవద్దని వారు దిమా వ్యక్తం చేశారు.

# మంత్రికి, సీనియర్ నాయకులకు శుభాకాంక్షలు

## పిసిసి నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎం.ఏ.సిరాజ్ ఖాన్, మాజీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మం డలం సీనియర్ నాయకులు టీపీసీసీ నల్గొండ పార్ల మెంట్ కోఆర్డినేటర్ ఎం.ఏ.సిరాజ్ కాల్, మాజీ పిఎసిఎస్ చైర్మన్, కొండమల్లేపల్లి దేవాలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి మంగళవారం ఉదయం నూతన ప్రభుత్వ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్.ఉత్తం కుమార్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు, రాష్ట్ర సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డిని, నాగార్జున సాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయ్‌వీర్‌రెడ్డిని వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సన్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దేవరకొండ నియోజకవర్గంను ప్రత్యేక దృష్టితో చూసి ప్రత్యేక నిధులు ఇచ్చి అభివృద్ధి చేయాలని మంత్రివర్యులను కోరినట్లు తెలిపారు.

# ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వేముల వీరేశం

వివరాలు 8లో

# బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శుభాకాంక్షలు

# రాష్ట్ర సోషల్ వెల్ఫేర్‌గా చైర్మన్‌గా పంజాల సురేష్ గౌడ్



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలకేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త,టైగర్ చారిటెబుల్ ట్రస్టు అధ్యక్షుడు పంజాల సురేష్ గౌడ్ పేదలకు,సమాజాకిని చేసిన సేవలకు గుర్తింపుగా ఢిల్లీలో జాతీయ అవినీతి నిరోధక కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పంజాల సురేష్ గౌడ్‌కు ఉత్తమ సామాజిక సేవ అవార్డును అందజేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా పంజాల సురేష్ గౌడ్ మాట్లాడుతూ గత 25 సంవత్సరా లుగా ప్రజలకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా అవార్డు ప్రధానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.

# నర్సింగరావుకు పి.ఆర్.టి.యు మండల శాఖ ఘన సన్మానం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలము గుండ్రాంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఇటీవలే బదిలీ ఐనా సి హెచ్ నర్సింగ రావును పి.ఆర్.టి.యు చిట్యాల మండల శాఖ తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాక అధ్యక్షుడు శ్రీ బాదం బిక్షపతి, మండల అధ్యక్షులు రేబల్లి శరత్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దంతూరి సైదులు గౌడ్, కార్యవర్గ సభ్యులు అంజయ్య, కరుణాకర్ గౌడ్, జయంతి మాల పాల్గొన్నారు.

# అండర్-14 రగ్బీ జాతీయ క్రీడలకు కొంక ప్రణతి ఎంపిక



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని కొంక ప్రణతి అండర్- 14 రగ్బీ జాతీయ క్రీడలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రణతిని గ్రామ సర్పంచ్ కర్పూరి సైదులు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, క్రీడలు కూడా అంతే ముఖ్యమని విద్యార్థులు క్రీడలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయురాలు అంబటి రేణుక, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన శ్రీ జడల పార్వతి రామలింగేశ్వర దేవాలయం సిబ్బంది

(మొదటిపేజీ తరువాయి)

ఆలయ ఇబ్బంది శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ అఫిషియో నెంబర్ శ్రీ రామలింగేశ్వర శర్మ, అధికారులు, ఆలయ సిబ్బంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేతగాని కృష్ణ, బత్తుల ఉషయ్యా గౌడ్, వడ్డే భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోతన కళాభవనం స్థానంలో అమరవీరుల స్మారక భవనం

## ఎమ్మెల్యే మందుల సామేల్



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట వద్ద నిర్మించుకున్న మహాకవి పోతన కళాభవనం స్థానంలో అమరవీరుల స్మారక భవన నిర్మాణం చేపట్టి భవనం ఆవరణలో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని తుంగతుర్తి ఎమ్మెలే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మోత్కూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే స్వగ్రామం ధర్మారం గ్రామంలో ఎమ్మెల్యేయ సామేలును కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ మోత్కూర్ లోని బిక్కేరు వాగు పై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరుకున్నందున కొత్త వంతెన నిర్మిస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో శంకుస్థాపన చేయించనున్నట్లు తెలిపారు. మోత్కూర్ రెవిన్యూ డివిజన్‌గా చేసేందుకు కృషి చేస్తానని, భవిష్యత్తులో అసెంబ్లీ నియోజకవర్గంగా చేసేందుకు తను ప్రయత్నిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో 34వ రోజు అన్నదానం





కోదాడ, మేజర్ న్యూస్ : అయ్యప్ప స్వామి ఆలయంలో 34వ రోజు అన్నదానం నిర్వహించారు. రావెళ్ళ కృష్ణారావు, మాలతి, శివప్రసాద్, లలిత ఆధ్వర్యంలో అన్నదానం ప్రారంభించారు. 500 మందికి అన్నదానం చేసినట్లు ఆలయ కమిటీ నిర్వహకులు వివరించారు. దంతాల నాగయ్య, దమయంతి, కల్లూరి పద్మజ, సత్య నారాయణ తదితరులు ఐదు క్వింటాళ్ల బియ్యం, 20 డబ్బాల మంచి నూనె అంద జేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు రేపాల ప్రసాదరావు, చల్లా రామ్మూర్తి తెలి పారు. బొలిశెట్టి కృష్ణయ్య, బేతవోలు గురుస్వామి, సురభి నరసయ్య, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, ఓరుగంటి శ్రీను, సుబ్బిశెట్టి, శ్రీను, రామనాథం, సత్యం, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణ ముదిరాజ్ వర్ధంతి

కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు, హైదరాబాద్ తొలి మేయర్ కొరివి కృష్ణ ముదిరాజ్ వర్ధంతి పట్టణంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కృష్ణ ముదిరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముదిరాజ్ కులస్తులు చింతకాయల



ఉపేందర్, నాగమణి, చిన రాములు, రామయ్య, సత్తయ్య, వీరబాబు, మట్టయ్య, రమేష్, వెంకన్న, పూర్ణచంద్రరావు, నర్సింహారావు, విప్లవరాజు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్వో ఆకస్మిక తనిఖీ





నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్ ః నేరరే డుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరి గిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం ఆకస్మి కంగా తనిఖీ చేసి కార్యక్రమాన్ని పరిశీ లించారు. వార్డు, ల్యాబ్, ఫార్మసీ రూ ములను పరి లించారు. హోమి యో క్లినిక్ ను పరిశీలించి దీర్ఘకాలిక వ్యాధులకు హోమియో మందులు అందించాలని కోరారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. గర్భిణీ స్త్రీలను, డెలివరీ అయిన వారినీ పరిశీలించి, ఆరోగ్య, ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని, ఐరన్ ఎక్కువగా లభించే ఆకుకూరలు, బెల్లం పట్టీలు, తాజా పండ్లు తీసుకొని రక్తహీనత రాకుండా చూసుకోవాలన్నారు. ఐరన్ శాతం తక్కువగా ఉంటే ఆరోగ్య కేంద్రంలో ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లను వాడాలని కోరారు. డెలివరీ కోసం ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి. నాగిని, హోమియో వైద్యురాలు, డాక్టర్ ఆర్. శృతి, సిహెచ్ఓ ఎస్, శ్రీనివాస్, సూపర్వైజర్స్ డి. శ్యామసుందర్ రెడ్డి, బి.జయమ్మ, యు డి సి సిహెచ్. త్రినాధ్, ల్యాబ్ టెక్నీషిన్ టి. జగదీశర్వర్, ఫార్మసిస్ట్ హేమలత, నర్సింగ్ ఆఫీసర్ రమాదేవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఓపెన్‌ఫోరం

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః శాలీగౌరారం మండల కేంద్రంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకం 13వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ కె నవీన్ కుమార్ పాల్గొని మాట్లాడారు. మండలంలోని గ్రామాలలో డిసెంమర్ 2021 నుండి జనవరి2023 వరకు నిర్వహించిన పనుల తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సభ నిర్వహించారు. ఓపెన్‌ఫోరంలో పాల్గొని గ్రామంలో జరిగిన అవకతవకలు గురించి వివరించారు. మొత్తం 5కోట్ల 66 లక్షల రూపాయల పని జరగగా 19 లక్షల రూపాయలు అవకత వకలు జరిగినట్లు తెలిపారు. అవకత వకలు పాల్పడినవారికి వారికి షోకాజు నోటీ సు ఇచ్చినట్లు అడిషినల్ ఎడీపీ తెలిపారు. బాధ్యులైన ఏపీఓ, ఈసీ, టీఎలు, కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గౌరి, ఎస్ఆర్పీ రాజు, ప్లాంటేషన్ అధికారి ఎండీ మిస్కిన్, ఏపీఓ జంగయ్య, ఈసీ వెంకట చారీ, డీఆర్పీ, టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్‌లు, గ్రామ పంచాయితి కార్యదర్శిలు, సర్పంచులు, ఎంపీటీసీలే తదితరులు పాల్గొన్నారు.

# పగడాల ముత్తు మరువలేని సేవలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు గరీబోల కులదైవమయ్యాడు. ఆపద ఉందంటే అర క్షణం కూడా ఆలోచన కూడా చెయ్యని కలియుగ ధర్మరాజుకు జనం నీరాజనాలు పడుతున్నారు. ఇప్పటికే ప్రజలకు లెక్కలేని సేవలు అందించిన ఆయనకు అడుగడుగునా మన్ననలు పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో మర్రిగూడ మండలం, తానేదార్ పల్లి గ్రామానికి చెందిన కె.యోనా ఈ మధ్యకాలంలో ఆక్సిడెంట్ కావటంతో మృతి చెందారు. భర్త మరణం వల్ల ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న రాధిక కుటుంబానికి పగడాల ముత్తు భరోసాగా నిలిచారు. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని 10 వేల రూపాయ లను మాల్ ఫౌండేషన్ కార్యాలయంలో వారికి అందించారు. రాధికకి ముగ్గురు ఆడపిల్లలు(చిన్నపిల్లలు) ఉన్నారు. ముత్తుకి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ ప్రమాదంలో వ్యక్తి మృతి



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః విద్యుత్ ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినన సంఘటన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో మంగళవారం చోటు చేసుకుంది. హుజూర్‌నగర్ ఎస్సై పి.హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన గోసుల వీరబాబు,(33) కొత్వాల్ గడ్డ సమీపంలో గల ఉప్పల్ల లక్ష్మి నారాయణ వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. ఈ రోజు ఉదయం 9 గంటల సమయంలో వారి వ్యవసాయ భూమిలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌కు ఎలక్ట్రీషయన్ తో ఫీజ్ వేయించి, తిరిగి ట్రాన్స్‌ఫార్మ్ ఆన్ చేయుటకు హ్యాండిల్ పట్టుకొని ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి క్రింద పడగా, చికిత్స నిమిత్తం హుజూర్‌నగర్ ఏరియా హాస్పటల్‌కు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడని, మృతుని తండ్రి గోసుల లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రామచంద్రపురం గ్రామంలో విద్యుత్ షాక్‌తో రైతు మృతి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః గరిడేపల్లి మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన బొలి శెట్టి లక్ష్మీ నరసయ్య 55 సంవత్సరాలు, తన పొలంలో మంగళవారం మోటర్ పనిచేయడం లేదని కేబుల్ వైర్లు పరిశీలిస్తుండగా ప్రమాద వశాత్తు మోటర్‌కు సంబంధించిన విద్యుత్ కేబుల్ తగిలి షాక్‌కు గురై చనిపోయినట్లు తెలిసింది.

# నార్నే రంగారావు పై చర్యలు తీసుకోవాలి

## పంజాల సురేష్ గౌడ్

బీబీనగర్, మేజర్‌న్యూస్ ః నార్నే ఎస్టేట్ అధినేత నార్నే రంగరావు,తన కుమారుడు గోకుల్ రైతులకు సంబంధిన వేల ఎకరాలను,జవాన్ల భూములను కబ్జా చేసి రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధాన మంత్రి,కేంద్ర హోం మంత్రికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పంజాల సురేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రల్లో కొని వందల సంఖ్యలో పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయినట్లు,వేల క్రిమినల్ కేసులు,సివిల్ కేసులు ఉన్నట్లు వారు తెలిపారు.నార్నె ఎస్టేట్ వారు రైతులను,జవాన్లను మోసం చేసి భూములను కబ్జా చేశాడని వారిపై వెంటనే సిబిఐ విచారణ చేపట్టాలని ఫిర్యాధు చేయడం జరిగిందని తెలిపారు.

# పశువుల పాకకి నిప్పటించిన గుర్తు తెలియని వ్యక్తులు





రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు పశువులపాకకి నిప్పంటించిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే గ్రామానికి చెందిన నీల మునగయ్య అనే వ్యక్తికి సంబంధించిన పశువులు (గొర్రెల) పాకను మంగళవారం మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని వ్యక్తి లేదా వ్యక్తులు నిప్పంటించారు. దగ్ధం అవుతున్న పాకను చూసిన స్థానికులు యజమానికి సమాచారం ఇచ్చి, చలార్చే ప్రయత్నం చేసిన కూడా పూర్తిగా దగ్ధమై పోయింది. మధ్యాహ్నం సమయం కాబట్టి అందులో పశువులు లేకపోవడం వల్ల ఎటువంటి ప్రాణహానీ జరగలేదు. ఈ ఘటనలో పాల్పడిన వ్యక్తి లేదా వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఏకీకృత సమాచార వ్యవస్థలో సరైన సమాచారం పూరించాలి

## మండల విద్యాధికారి కూకుట్ల నర్సింహా



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఏకీకృత సమాచార వ్యవస్థలో సరైన సమాచారం పూరిం చాలి అని మండల విద్యాధికారి కూకుట్ల నర్సింహా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏకీకృత సమాచార వ్యవస్థ (యూని ఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) డాటా నమోదుపై మండలంలోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్‌లు, ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం అయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలల స్థితిగతులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల సమాచారంపై ఏటా ఏకీకృత జిల్లా సమాచార వ్యవస్థలో సమాచారం నమోదు చేసేందుకు తగు సూచనలు చేశారు. విద్య కోసం ఏకీకృత జిల్లా సమాచార వ్యవస్థలో డాటాను ఎప్పటికప్పుడు పూరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రథమ ఉపాధ్యాయులు ఎండి రఫీ, జిహెచ్‌ఎం మల్లేశం, ఎన్.యాదయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ప్రిన్సిపల్స్, ప్రత్యేక అధికారులు, ఎంఐఎస్, ఎల్డీఏ, సీఆర్పీలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలునాయకుని మర్యాదగా పూర్వకంగా కలిసిన పూల్‌సింగ్ నాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఎస్టీ సెల్ మండల నాయకులు పూల్ సింగ్ నాయక్ తెలిపారు. ఎస్టీ సెల్ మండల నాయకులు ఇస్లావత్ ఫుల్ సింగ్ నాయక్, రోడిగడ్డ తండా గ్రామస్తులు నేనావత్ లక్ష్మణ్‌నాయక్, భీమ్లానాయక్, రవీందర్‌నాయక్, మోతి రామ్ నాయక్, లక్ష్మి తదితరులు ఉన్నారు.

# అధ్విక్ జన్మదిన వేడుకలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రములోని శ్రీ సాయి రాఘవేంద్ర పంక్షన్‌హాల్‌లో వర్కాల గ్రామానికి వింజమూరి మౌనిక - కుమార్ కుమారుడు అధ్విక్ జన్మదిన వేడుకలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవిని ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల రైతు బంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్య సాగర్ రావు, బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి, వర్కాల గ్రామ సర్పంచ్ వింజమూరి రవి, సందె యేసు, మాసని పెద్దయ్య, నక్కనమోని పరమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ పద్మావతినగర్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ఉత్తమ్ పద్మావతి నగర్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వి ఏసయ్య హాజరై క్రీస్తు సందేశాన్ని భక్తులకు అందజేశారు. బ్రదర్ జాన్, కవిత, నడిగూడెం ఎంపీపీ జ్యోతి మధు బాబు, క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వి జానకి ఏసయ్య, బొల్లికొండ కోటయ్య, జాన్, జగ్గు నాయక్, ఆనంద్, లక్ష్మయ్య, లెనిన్, భూమ్ నాయక్, అశోక్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



సూర్య



# మున్సిపాలిటీలలో అక్రమ లేఔట్‌ల పై చర్యలు తీసుకోవాలి

★ లే-అవుట్ లలో 10 శాతం ఖాళీస్థలంలో పట్టణ ప్రకృతి వనం ఏర్పాటు చేయాలి

★ సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక





హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్‌: హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలలో అక్రమ లేఔట్‌లపై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ప్రియాంక అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలలో అక్రమ లే-అవుట్ లను పరిశీలించిన అనంతరం హుజూర్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ప్రియాంక మాట్లాడుతూ నేరేడుచర్ల, హుజర్‌నగర్ మున్సిపాలిటీలలో అక్రమ లే-అవుట్ ల పరిశీలన కోసం హుజూర్‌నగర్ ఆర్డీవో ఎన్.జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రహసిల్దార్లు, సర్వేయర్లతో రెండు టీంలను ఏర్పాటుచేసి అక్రమ లే-అవుట్ లపై నివేదిక అందజేయాలని అన్నారు. లే-అవుట్ లలో కమ్యూనిటీ కోసం కేటాయించిన 10 శాతం స్థలంలో పట్టణ ప్రకృతి వనం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఆర్డీవో ఎన్.జగదీశ్వర్ రెడ్డి, హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, హుజూర్‌నగర్, గరిడేపల్లి తహశీల్దార్లు యం. నాగార్జునరెడ్డి, కవిత, మట్టంపల్లి నయాబ్ తహశీల్దార్ సత్యనారాయణ, మున్సిపాలిటీ, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాసుల ఆంజనేయులు గౌడ్



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలకేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ ముదుగుల మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మల్లేష్‌కు మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ తన వంతు సహాయంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి కాసుల సాయి గౌడ్, పొట్ట వెంకటేష్, పంజాల వేణు, గోసుకొండ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌ఓలు, సూపర్వైజర్లకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం బూత్ లెవెల్ (బిఎల్‌ఓ) అధికారులకు, సూపర్వైజర్లకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం మాస్టర్ ట్రైనర్ రవీందర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనర్ బిఎల్‌ఓల విధులు, ఓటరు జాబితాను ఎలా నిర్వహించాలి. అభ్యంతరాలను ఏ విధంగా నమోదు చేయాలి అనే అంశాలపై శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, డిటి శ్రీధర్ నాయక్, బి ఎల్ ఓ లు సూపర్వైజర్లు ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులుగా బోయ రాములు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు బోయ రాములు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. నా యొక్క ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి యానం విజయ్ కుమార్, జిల్లా నాయకులకు, మండల నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా మలిగే శ్రీనివాస్ గురు స్వామి పదు నెట్టాంబడి 18వ మహా పడిపూజ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : సోమవారం అయ్యప్ప మహపడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ పట్టణానికి చెందిన మలిగే శ్రీనివాస్ గురు స్వామి పదు నెట్టాంబడి 18వ మహా పడిపూజ సందర్భంగా వారి ఇంటి వద్ద శ్రీ సత్య ప్రియ గురు స్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప శరణంశరణం అయ్యప్ప స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో చౌటుప్పల్ పట్టణ కేంద్రం మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం మాలదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల మున్సిపాలిటీ గురుస్వాములు, అయ్యప్ప మాలదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలను కలిసిన మండల నాయకులు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌ను మంగళవారం అడ్డగూడూర్ మండలం దర్మారం తన నివాసంలో మండల యస్సీ సెల్ అధ్యక్షులు పెరుమాండ్ల నరేష్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలోని పలు విషయాలపై ఎమ్మెల్యేతో చర్చించగా త్వరలో నియోజకవర్గంలోని అన్ని మండలాలో, గ్రామాలలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేపడతామని హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రేస్ నాయకులు పాల్గోన్నారు.

## కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపిన ఎండి జమీర్ధోన్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఎన్నికైనందున కుంభం అనిల్ కుమార్ రెడ్డిని, రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ కలిసి శాలువాతో సత్కరించి పూల బోకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపినారు. ఆయన మాట్లాడుతూ యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నిరంత పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ముందుకు నడుస్తు ఆయన చేసిన సేవతో భువనగిరి ప్రజలు శాసనసభ్యులు ఎన్నుకున్నారని, భువనగిరి ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పినారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించిన ప్రోగ్రాం ఆఫీసర్

నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రతి మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పిహెచ్‌సిలో ల్యాబ్ టెస్టుల నిర్వహణ, వైద్య చికిత్స నిర్వహణ, వివిధ అంశాలపై సిబ్బంది నుండి రివ్యూ తీసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి చూశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఆశ్రిత, పిహెచ్‌ఎన్ తార, సూపర్వైజర్ చిన్ని, ఎం ఎల్ హెచ్ పిలు, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే వేముల వీరేశంకు

## శుభాకాంక్షలు తెలిపిన కూనూరు సాయికుమార్ గౌడ్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి నకిరేకల్ నియోజకవర్గం నుండి పోటిచేసి గెలుపొందిన, ఎమ్మెల్యే వేముల వీరేశంను మంగళవారం, మండలంలోని బోగారం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కూనురి సాయికుమార్ గౌడ్ కలసి శాలువాతో సత్కరించి, పూల బోకేను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా మహా పడిపూజ

### స్వామి నామస్మరణలతో మారుమోగిన ఇంద్రపాల నగరం అయ్యప్ప కొండ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇంద్రపాల్ నగరం గ్రామంలో కొండపై వెలసి ఉన్న ప్రసిద్ధిగాంచిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఇంద్రపాలనగర అయ్యప్ప దీక్షాపరుల సారథ్యంలో భరణి తంత్రి కరకములచే అంగరంగ వైభవంగా మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వందలాది మంది అయ్యప్ప దీక్షాపరులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. కొన్ని సంవత్సరాలుగా అనివార్య కారణాలవల్ల శబరిమలైకి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నటువంటి అయ్యప్ప దీక్షాపరులు ఇంద్రపాలనగర కొండపై వెలసియున్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి ఇరుముడి సమర్పిస్తున్నారు. రోజురోజుకు భక్తుల కొలహాలముతో విరాజిల్లుతున్న ఇంద్రపాలనగర అయ్యప్ప స్వామి. భక్తులకు కోరిన కోరికలకు కొంగుబంగారంగా ప్రసిద్ధిగాస్తున్నాడు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తదితర అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

నూతనకల్, మేజర్‌న్యూస్ : బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండే విధంగా చూడాలని వారిని బయట పనులకు పంపించవద్దని సిఆర్‌పి కనకం రవీందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో బడి ఈడు పిల్లల, బడి బయట పిల్లల సర్వే నిర్వహించి మాట్లాడారు. బడి ఈడు కలిగిన పిల్లలందరినీ తప్పక బడిలోకి పంపించాలని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.



## అమ్మాయిలు సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




రామన్నపేట, మేజర్‌న్యూస్ : నేటి సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని, నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రాచకొండ షీ టీం సభ్యుడు అలీమోద్దీన్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో షీ టీం సభ్యులు విద్యార్థులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాకు బానిసలుగా మారి విద్యార్థిని, విద్యార్థులు తమ జీవితాలను ఎలా బలిచేసుకుంటున్నారో అవగాహన కల్పించారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులతో పరిచయాలు, చాటింగ్ వంటివి విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తాయని అన్నారు. ఆకతాయిల చర్యల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సమస్యలు ఎదురయితే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె.మణి, షీటీం సిబ్బంది శివలింగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

### సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా



నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ ః నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 15 వార్డులకు సంబంధించిన మురికి కాలువలు వాటిని శుభ్రం చే యడం, జాన్ పహాడ్ రోడ్డుకు సంబంధించిన కాలువ, పార్కింగ్, 33 ఫీట్ల రోడ్డు గురించి తదితర సమస్యలను పరిష్కరించాలని మంగళవారం సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేసారు. నేరేడుచర్ల అట్టల ఫాక్యర్టీ వద్ద ఉన్న శీను హోటల్ ద్వారా వేస్ట్ వాటర్ ని ఎన్ఎస్పి కాలవలో తన హోటల్ కి సంబంధించిన నీటిని వదిలే విషయం గురించి మున్సిపల్ అధికారులకు వివరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో ప్రజా పంథా నియోజకవర్గ కన్వీనర్ వాసపల్లయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, కోశాధికారి వాస కరుణాకర్, నియోజకవర్గ కార్యదర్శి సభ్యులు పావని, లక్ష్మి మాలాంబి, మండల పిఓడబ్ల్యూ కార్యవర్గ సభ్యులు రమణ ఫాతిమా, దుర్గమ్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ పై బూత్ లెవల్ అధికారులకు శిక్షణ

నడిగూడెం,మేజర్‌న్యూస్:మండల కేంద్రం లో మంగళవారం ఓటరు జాబితా సవరణ పై బూత్ లెవల్ అధికారులకు తహసిల్దార్ జయవాణి దేవి అధ్యక్షతన శిక్షణ నిర్వహించారు.ఈ సంధర్బంగా మాస్టర్ ట్రైనర్ రామారావు బిఎల్వోలకు ఓటరు జాబితా సవరణ పై సూచనలు చేసారు.ఈ నెల 20 నుండి ఓటరు జాబితా సవరణ చేపట్టాలన్నారు.1జనవరి2024 నాటికి 18 సంవర్సరాలు నిండిన యువతీ యువకుల కు ఓటు హక్కు నమోదు చేయాలన్నారు.ఈ సమావేశం లో సూరిన్‌డెంట్ ఇమామ్ ఉన్నారు.

## జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

### లోడంగి శ్రవణ్ కుమార్



చిట్యాల, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్ఎల్బీసీ సొరంగం, బి.వెల్లంల ప్రాజెక్టు, ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువలను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సిపిఐ కౌన్సిల్ సమావేశం చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా నల్లగొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో టిఆర్ఎస్ నిర్లక్ష్య వైఖరి మూలంగా ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిర్ణయిత కాలంలో పూర్తిచేసి ప్రజల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని ఆయన కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వము రద్దు చేసిన అసైన్మెంట్ కమిటీలను తిరిగి పునరుద్ధరణ చేసి భూ సమస్యలను అఖిలపక్ష కమిటీల ద్వారా పరిష్కారం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వము ఇండ్లు,రేషన్ కార్డులు, పెన్షన్లు వంటి సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం.డి అక్బర్ గీత పని వారల సంఘం జిల్లా కార్యదర్శి బొడిగ సైదులు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, మండల కౌన్సిల్ సభ్యులు ఎస్కే షరీఫ్, బోలుగూరి లింగయ్య, మేకల బిక్షం, రావుల చిన్న వెంకన్న, దామనూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలై వెళ్లిన అయ్యప్ప స్వాములు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప మాలధారణ స్వాములు ఇరుముడి కట్టుకొని శ్రీ హరిహరసుతుడు అయ్యప్ప స్వామి సన్నిధానమైన శబరిమలైకి మంగళవారం బయలుదేరి వెళ్లారు. మండల కాలం స్వామివారి దీక్ష దిగ్విజయంగా పూర్తి చేసిన స్వాములు శ్రీ పార్వతి సమేత శంభులింగేశ్వర స్వామి ఆలయంలో విగ్నేశ్వర హెూమం నిర్వహించిన అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి కట్టుకొని బయలుదేరి వెళ్లారు. ఈ ఇరుముడి కార్యక్రమంలో గురుస్వాములు బొడ్డుపల్లి అంజయ్య, తీగల శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం శంభారెడ్డి, నాగం సుధీర్ రెడ్డి, నరేష్, భూపతి, ముత్యం శ్రీను స్వాములు తదితరులు ఉన్నారు.

## నేరేడుచర్ల హైస్కూలును సందర్శించిన వృత్తి నైపుణ్య అభివృద్ధి బృందం

నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ ః జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ను మంగళవారం నిరంతర వృత్తి నైపుణ్యాభివృద్ధి(సి పి డి సెల్) పరిశీలన బృందం సందర్శించి, ప్రతి తరగతిలో విద్యార్థిని, విద్యార్థుల సామర్థ్యాలను, విద్యార్థుల నోటు పుస్తకాలు, జవాబు పత్రాలు, సంబంధిత రికార్డుల ఆధారంగా పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన "ఉన్నతి", "లక్ష్య" కార్యక్రమాల నిర్వహణ తీరును పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు వై. నర్స కుమారి, పద్మావతి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో కసిరెడ్డి గెలుపుకు కృషిచేసిన పార్టీ శ్రేణులు, ప్రజలందరికి కృతజ్ఞతలు

**మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే కసిరెడ్డిని సత్కరించిన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్‌నేత సూధిని కొండల్‌రెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 19): కల్వకుర్తి అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి గెలుపుకు అహర్నిషలు కృషిచేసిన పార్టీ శ్రేణులు, ప్రజలందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాడ్గుల మండల కాంగ్రె:స్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్, కొల్కులపల్లి ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి చెప్పారు. తెలంగాణలో ఏకపక్ష విధానాలతో విసుగెత్తిన అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించి పట్టంగట్టగా కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇతర పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా తల్లొగ్గక శాసనసభ్యులుగా కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలిపించి ఇందిరమ్మ రాజ్యానికి తోడ్పాటునందించినట్లు తెలిపారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డిని మంగళవారం తనతో పాటు కాంగ్రెస్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి కొల్కులపల్లి కాంగ్రెస్ నాయకులు భట్టు అశోక్‌రెడ్డి, బొజ్జ సాయిరెడ్డి తదితరులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వివరించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గ్రామాలు, తాండాల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ శ్రేణులంతా అహర్నిషలు కృషిచేసి ప్రజలకు కాంగ్రెస్ 6 గ్యారెంటీలను వివరించి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆవశ్యకతను వివరించడం జరిగిందని ఆయన వెల్లడించారు. రాబోవు పార్లమెంట్, గ్రామపంచాయతి, స్థానిక ఎన్నికల్లో సైతం ఇదే తరహాలో ప్రజలతో కలిసి పార్టీ శ్రేణులంతా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు శాయశక్తులా కృషిచేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కల్వకుర్తిలో కసిరెడ్డి



నారాయణరెడ్డి గెలుపుకు తోడ్పాటునందించిన ప్రజలు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టేందుకు శ్రమించిన పార్టీ శ్రేణులందరికి భట్టు కిషన్‌రెడ్డి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగించి అన్నివర్గాల మన్ననలు పొందడం ఖాయమని, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని సత్కరించిన వారిలో కాంగ్రెస్ నాయకులు జింకల లక్ష్మయ్య, గుర్రం సంతోష, నాగిల్ల యాదయ్య, వార్డుసభ్యులు యాచారపు రమేష్, ఉడుల జగన్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్లు ముద్దం కృష్ణగౌడ్, ఏర్పుల రామకృష్ణ, జగన్, దశరథం తదితరులు ఉన్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు.

# ఆయుష్మాన్ భారత్‌కు దరఖాస్తు చేసుకోవాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 19) ః కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తుందని జిల్లా ఉప వైద్యాధికారి దామోదర్ తెలిపారు. వికసిత్ భారత్‌సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం కేసారం గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా 30 మందికి అభ కార్డులు నమోదు చేసి పంపిణీ చేశారు. ఆయుష్మాన్ భారత్‌లో ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో గోపాల్‌రెడ్డి, సంతోష, సుదర్శన్, బలరాం, బాలకృష్ణ, శ్రీవాణి, ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నేడు చలో ఢిల్లీ

**సంసాద్ ఘెరావ్‌కు బయలుదేరిన మహేశ్వరం కాంగ్రెసు నాయకులు**



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 19); యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు పీవీ శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశానుసారం నేడు యువజన కాంగ్రెస్ తలపెట్టిన చలో ఢిల్లీ సంసాద్ ఘెరావ్‌యాత్రకు పార్లమెంటు ముట్టడి కార్యక్రమాన్ని కి శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నుండి ఢిల్లీ జంతర్ మంతర్ కు మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ వంగా లక్ష్మీ కాంత రెడ్డి, బడంగ్ పేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిగురింత నరసింహారెడ్డి, యువజన కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు గుడుపల్లి పెంటా రెడ్డి, యువజన కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తోపాటు పలువురు నేతలు ఢిల్లీ కి బయలుదేరారు.

# యాచారంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**-అభిషేక్ రెడ్డికి. ఉప్పల్ భాస్కర్ కి శాలువాతో సన్మానం -దేవుడు ఆరాధన గొప్పది -ఏసుక్రీస్తు అంటేనే గొప్ప విశ్వాసం -మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి..**



యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 19) : యాచారం మండల కేంద్రంలో క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్స్ పాస్టర్స్ అసోసియేషన్ చైర్మన్ క్రిస్టఫర్.. వైస్ చైర్మన్ రెవరెన్ కే సంజీవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ముఖ్యఅతిథిగా మల్ రెడ్డి అభిషేక రెడ్డి. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల భాస్కర్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ హాజరయ్యారు. వారికి శాల్వాతో పాస్టర్స్ అందరు కలిసి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రిస్మస్ అంటేనే యేసుక్రీస్తు. జనానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరువుకునే మతపరమైన పండుగ అని గుర్తు చేశారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని పేద ప్రజలకు దానధర్మాలు చేయడంలో ఆనందం కలుగుతుందని పాస్టర్స్ తెలియజేశారు. ఏసుక్రీస్తును నమ్ముకున్న వాళ్లు ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా దేవుడికి సేవ చేయాలని సూచించారు. డిసెంబర్ 25న క్రిస్మస్ ఎందుకు జరువుకుంటున్నామంటే పసుల పాకలో జన్మించిన యేసు క్రీస్తు. చివరకు ఒక సత్రం యజమాని తన పశువుల పాకలో వారికి ఆశ్రమం ఇచ్చారు. అక్కడే మేరీ జన్మనిచ్చింది. రెండు సంవత్సరాల కిందట డిసెంబర్ 24న అర్ధరాత్రి 12 గంటల తర్వాత జీసస్ జన్మించడంతో.. డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగ జరువుకుంటారని అన్నారు. అందుకని దేవుడు ఒక్కడే. ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరు చదవాలని చర్చిలో కోరారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ రాజు. జీఎం ప్రభాకర్. ఇజ్రాయిల్. ఏ ప్రభాకర్. కే భాస్కర్. జోసెఫ్. ముచ్చర్ల సమేల్. చింతుల్ల సాయిలు. జోగు కృఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి రైతుబంధు నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**★రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన 15రోజులు కావస్తున్న తరుణంలో రైతులకు వెంటనే రైతుబంధు విడుదల చేయాలి ★ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలుచేసేలా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవచూపాలి : బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 19): యాసంగి పంటల సాగు ఆరంభమైన ప్రస్తుత తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుబంధు నిధులను విడుదల చేయాలని భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రైతులకు పంటల పెట్టుబడి సాయం కింద రైతుబంధును ఎన్నికలకు రెండురోజుల ముందు ఇవ్వజూసినప్పటికి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ అందుకు అంగీకరించకపోవడంతో రైతుబంధు ఆగిపోయిందని, ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 15రోజులు కావస్తున్నా గతంలో మాదిరిగా ఎకరాకు 5వేల రూపాయల చొప్పున రైతుబంధు నిధులు విడుదల చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం కాసుల వెంకటేష్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారమియ్యడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామిల్లో భాగంగా 6 గ్యారెంటీలను తక్షణమే అమలుచేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవచూపాలని ఆయన కోరారు. అదే విధంగా రైతు భరోసా కింద ఎకరాకు 15వేల పంటల పెట్టుబడి సాయాన్ని, కౌలు రైతులకు ఇస్తామన్న 12వేల రూపాయల సాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైనవారందరికి వర్తింపజేసి రైతన్నల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కాసుల వెంకటేష్ పేర్కొన్నారు. భారతీయ జనతాపార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తుందని ఈ సందర్భంగా కాసుల వెంకటేష్ వివరించారు.



# ముస్లింవాద కథలకు ఎం.డి బషీర్‌కు డాక్టరేట్



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19) : రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న బషీర్ తెలంగాణకు ముస్లిం వాద కథలకు గాను డాక్టరేట్ అందుకున్నాడు. ముస్లింవాద వాద వస్తు శిల్ప, వైవిధ్యం అంశంపై ఉస్మానియా ప్రాచ్య కళాశాల విభాగం డీన్ పర్యవేక్షకులు డాక్టర్ సిల్మా నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ ముస్లింల ఆర్థిక, సామాజిక, రాజకీయ, పేదరికం తదితర ముస్లిం వాదాన్ని బలపరిచే కథల పరిశోధనకి డాక్టరేట్ లభించినట్లు బషీర్ పేర్కొన్నారు. ఈ పరిశోధనకు సహకరించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ కాశీం, రాజారత్నం, శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు అయూబ్, మృణాళిని సహచర ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం పాఠశాలలో డాక్టరేట్ అందుకున్న ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

# కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 19): ప్రభుత్వం ద్వారా మంజూరైన కల్యాణలక్ష్మీ, షాదీముభారక్ చెక్కులను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేద ఆడపడుచుల వివాహాలను చేసేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందని, ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో యువతుల వివాహాలు చేసేందుకు తల్లిదండ్రులు అప్పులు చేసేవారని, కానీ నేడు ఆనందంగా వివాహాలు చేస్తున్నారన్నారు. కేశంపేట, ఫరూఖ్‌నగర్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు పెద్ద సంఖ్యలో చెక్కులు మంజూరవడం సంతోషకరమని, చెక్కులను త్వరగా బ్యాంకుల్లో వేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట జెడ్పీటీసీ తాండ్ర విశాల, తహశీల్దార్ అజంఅలీ, తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్ నుండి కేరళ శబరిమల అయ్యప్ప స్వాముల పాదయాత్ర... అనంతపురంకు చేరిన పాదయాత్ర

రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 19):రాజేంద్రనగర్ సర్కిల్ కాటేదాన్ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి కేరళ శబరిమలకు అయ్యప్ప స్వాములు రమేష్ రెడ్డి, కిషోర్, నాగరాజు, అఖిల్, ఘని స్వాములు పాదయాత్రగా వెళుతున్నారు. డిసెంబర్ 6 న ప్రారంభమైన పాదయాత్ర 15వ రోజుకి అనంతపూర్ కు చేరుకుంది.ఈ సందర్భంగాస్వాములు మాట్లాడుతూ... సుమారు 1100కిలో మీటర్ల పాదయాత్ర 37 రోజుల పాటు కొనసాగుతుందన్నారు.రోజుకు సుమారు 30 నుంచి 40కిలో మీటర్లు నడుస్తామన్నారు.సువర్ణ భూమి ఆధ్వర్యంలో పాదయాత్ర కొనసాగుతుందన్నారు.అయ్యప్ప స్వామి శరణు ఘోష, భజనలు చేసుకుంటూ గురుస్వాములు, స్వాములు పాదయాత్రలో ముందుకు వెళుతున్నామన్నారు. ప్రతీయేటా కాటేదాన్ నుంచి భారీగా అయ్యప్ప స్వాములు పాదయాత్రగావెళతారన్నారు. నాలుగో సారి పాదయాత్రగా శబరిమలకు వెళ్తున్నట్లు తెలిపారు.తమ పాదయాత్ర ప్రారంభంలో కాస్త కష్టమనిపించినా క్రమంగా అలవాటు పడ్డామని...అయ్యప్ప దయతో సవ్యంగా సాగుతోందని భక్తులు చెప్పారు. మొదటి రోజు తక్కువ ప్రయాణించామని కానీ వెళ్తూ వెళ్తూ మాకు అయ్యప్ప స్వామి అనుగ్రహంతో మొదటి రోజు కంటే ఇప్పుడు 30 నుంచి



40 కిలోమీటర్ల వరకు రోజుకి కాలినడకన నడుచుకుంటూ అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్తున్నామని చెప్పారు.తమను అయ్యప్ప స్వామే కాపాడుతారని తెలిపారు.

# మస్జిద్ స్థలంలో అక్రమ నిర్మాణాలు కూల్చేసిన మున్సిపల్ అధికారులు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్19):మస్జిద్ స్థలంలో అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడ, షెడ్డు నిర్మాణాలను మంగళవారం మున్సిపల్ అధికారులు కూల్చేశారు.జల్ పల్లి మున్సిపాలిటీ పార్దిగూడ సర్వేనెంబర్ 26,27/28 లో 2,025 గజాల స్థలాన్ని సయ్యద్ అబ్దుల్ సమద్ ఖాద్రి, సయ్యద్ సాజిద్, జలీల్ ఖాన్, మతిన్ ఖాన్ లు 1999వ సంవత్సరంలో పెద్ద గులాబ్, చిన్న గులాబ్, కేశవరావు, బాలు సింగ్ మరి కొంతమంది దగ్గర నుండి భూమిని కొనుగోలు చేశారు.అయితే ఆ స్థలాన్ని వారు 6సంవత్సరాల క్రితం మస్జీద్ కోసం కేటాయించి బోర్డు పెట్టారు.గత మూడు రోజులగా కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆ స్థలాన్ని కబ్జా చేసి మస్జిద్ బోర్డు తొలగించి షెడ్డు, ప్రహరీ గోడ నిర్మించి మకాం వేశారు. విషయం తెలుసుకున్న భూమి యజమానులు ఆ స్థలం మాది అని దాన్ని మేము మస్జిద్ కోసం కేటాయించామని అన్నారు. కానీ అక్కడ ఉన్న వ్యక్తులు ఇది మా తాతల భూమి అని పొరపాటున మీకు అమ్మారని, ఇక్కడ మస్జిద్ నిర్మాణం చేపట్టరాదని వారితో వాగ్వాదం చేసి బెదిరింపులకు పాల్పడ్డారు.దీంతో సయ్యద్ సాజిద్, అబ్దుల్ సమద్, జలీల్ ఖాన్, మతిన్ ఖాన్ లు పహాడీ షరీఫ్ పోలీసులకు,మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ



విషయంపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు హబీబ్ ఉనిస్సా,కాజా,సిరాజ్ మున్సిపల్ సిబ్బంది కలిసి పహాడీ షరీఫ్ ఎస్సై భాస్కర్, పోలీస్ బందోబస్తు మధ్య ప్రహరీ గోడ,షెడ్డు నిర్మాణాలను కూల్చివేశారు.

## తెలంగాణలో కుటుంబ పాలన అంతమొంది ప్రజాపాలన ఆరంభమైంది : మక్తగూడ మాజీ ఉపసర్పంచ్ దయ్యాల మల్లేష్



కొత్తూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 19): తెలంగాణ సెంటిమెంట్ అందలమెక్కి నియంత విధానాలతో దశాబ్ద కాలం పాటు సాగిన కుటుంబ పాలన అంతమొంది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో ప్రజాపాలన ఆరంభమైందని కొత్తూర్ మండలం మక్తగూడ మాజీ ఉపసర్పంచ్ దయ్యాల మల్లేష్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలోనే బడుగు, బలహీనవర్గాల ప్రజలందరికి మేలు చేకూరుతుందని, దశాబ్దాల కాలంగా పదవులతో నిమిత్తం లేకుండా కృషిచేసిన వీర్లపల్లి శంకర్‌ను షాద్‌నగర్ ప్రజలంతా ఎమ్మెల్యేగా గెలిపించడం ఆనందంగా వుందని, వీర్లపల్లి ఆధ్వర్యంలో షాద్‌నగర్ సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని మల్లేష్ ధీమా వ్యక్తం చేశారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు తనమధ్య ఉన్న బంధాన్ని మంగళవారం మక్తగూడ మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ గుర్తుచేస్తూ షాద్‌నగర్‌లో వీర్లపల్లి శంకర్ గెలుపు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారంతో బిఆర్ఎస్ కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. షాద్‌నగర్ అసెంబ్లీతో పాటు తెలంగాణలో కుటుంబ పాలన అంతమొంది ప్రజాపాలన ఆరంభైన తరుణంలో అన్నివర్గాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన వివరించారు. అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామిలన్నింటిని పకడ్భందీగా అమలుచేసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## కడ్తాల్‌లో వైభవంగా అయ్యప్ప మహాపడిపూజ

ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించిన డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 19): కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసి అధికార ప్రతినిధి, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా గౌరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులు, అయ్యప్ప మాలధారణ భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, అయ్యప్ప మాలధారణ భక్తులు, గురుస్వాములు శ్రీశైలం, వెంకటేష్, ప్రవీణ్, చంద్రయ్య, బాలరాజ్, నవీన్, సాయి, శివ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప ఇరుముడి పూజ

★ముఖ్య అతిధిగా హాజరైన సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 19): కడ్తాల్ మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మంగళవారం అయ్యప్ప మాలధారణ గురుస్వామి చందర్, ముకుంద ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ, ఇరుముడి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై అయ్యప్ప మాలధారణ భక్తులు, గురుస్వాములు, స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన శ్రీశైలం, వెంకటేష్, బాల్‌రాజు గురుస్వాములు, అయ్యప్ప మాలధారణ భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ హితాన్ని కాంక్షించి ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని కోరారు. అనంతరం మాలధారణ భక్తులు ఇరుముడులతో శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాధారం గణేష్ గౌడ్, గురిగళ్ళ జంగమ్మ రామచంద్రయ్య, గ్రామస్థులు శిశుపాల్ రెడ్డి, శేఖర్‌రెడ్డి నాయకులు అంజయ్య, రవి, శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్19): అనుమానాస్పదంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం. తలకొండపల్లి గ్రామం హర్యానా తండాకు చెందిన కేతావత్ మల్లేష్ సోదరుడు కేతావత్ నరేందర్ అలియాస్ రవి(45) గత నాలుగు సంవత్సరాలుగా తుక్కు గూడలో తన కుటుంబ సభ్యులతో ఉంటున్నాడు. 19వ తారీకు ఉదయం ఎనిమిది గంటలకు నరేందర్ అల్లుడు కేతావత్ మల్లేష్ కు ఫోన్ చేశాడు. 18 వ తారీకు నుండి అతని మామయ్య నరేందర్ కనిపించడం లేదని,అదే రోజు మధ్యాహ్నం 1: గంటలకు శివాజీ వైన్స్ సమీపంలో తుక్కుగూడ మార్కెట్ లోని టేబుల్ పై నరేందర్ మృతదేహం పడి ఉందని కేతావత్ మల్లేష్ కు తెలియజేశారు. ఈ విషయంపై తన సోదరీ కేతావత్ సరోజ పై అనుమానం వ్యక్తం చేస్తూ పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు ఎస్సై ఎన్.భాస్కర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శంకర్‌నాయక్‌కు కార్పొరేషన్ చైర్మన్ అవకాశం కల్పించాలి

తుర్కపల్లి, మేజర్‌న్యూస్‌: మాజీ కాంగ్రెస్ తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించాలని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ జనరల్ సెక్రెటరీ వల్లపు రమేష్ కోరారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలం ధర్మారం తండాకు చెందిన ధనావత్ శంకర్ నాయక్ 20 సంవత్సరాల నుండి పార్టీ కోసం కృషి చేస్తున్నారని, గతంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గాను, తుర్కపల్లి మండలం మాజీ జెడ్పిటిసిగా, ధర్మారం గ్రామానికి సర్పంచ్గా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులుగా, తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీకి నిరంతరం సేవలు అందించారని, ఆయన పార్టీకి చేసిన కృషిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ చైర్మన్‌గా పదవిని ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాలకు అవకాశం ఇస్తుందని భావిస్తూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అనే గుర్తింపు ఉంటుందని, కాబట్టి పేద రైతు కుటుంబం నుంచి వచ్చిన గిరిజన బిడ్డ ధనావత్ శంకర్ నాయక్ కు అవకాశం కల్పించాలని కోరుతున్నట్టు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్యను కోరుతున్నట్టు తెలిపారు.



# ఎమ్మెల్యే బాలునాయక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

## బంజారా ఐక్యవేదిక జిల్లా ఇంచార్జ్ కొర్ర నాగరాజ్ నాయక్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర నూతన మంత్రి వర్గంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ స్థానం కల్పించాలని లంబాడిలా ఐక్య వేదిక ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ కొర్ర నాగరాజ్ నాయక్ (బంజారా ఐక్యవేదిక) మాట్లాడుతు పత్రిక ప్రకటన ద్వారా కోరినారు. దేవరకొండ నియోజకవర్గం చాలా వెనుక బడ్డ నియోజక వర్గం అని ఈ నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ఇక్కడి ప్రజలు బాలునాయక్‌ను గెలిపించినందున వారికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినట్లు అయితే ఈ నియోజకవర్గం అభివృద్ధిలో ముందువుంటుంది అన్నారు. రాష్ట్రంలోనే అతి పెద్ద లంబాడీలకు మంత్రీవర్గంలో సామాజిక వర్గమైన చోటు కల్పించి ప్రభుత్వం సామజిక న్యాయం పాటించాలి అని కోరినారు. రాష్ట్రంలో లంబాడీల అత్యధిక జనాభా శాతం ఉన్న 60 నియోజవర్గాలలో మాత్రమే కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించిన విషయం పరిగణలోకి తీసుకొని గిరిజన బిడ్డకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంతటా బంజార ప్రజలు ఏకపక్షంగా ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి విశ్వాసాన్ని చాటుకున్నారు అని తెలిపారు. గెలుపొందిన గిరిజన ప్రజా ప్రతినిధులు అందరు ఐక్యంగా ఉంటూ ఆదివాసీ గిరిజన ప్రజల సమస్యలపై దృష్టి సారించి, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని కోరుకుంటూ గెలిచినా ఆదివాసీ గిరిజనులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వేముల వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం తాళ్లవేల్లంల,వెంబావి గ్రామాల ఆత్మీయ సమ్మేళనం హయత్‌నగర్‌లో వడ్డేపల్లి శ్రీశైలం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామల అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు.గత పాలకుల సమయంలో నియోజకవర్గంలో గ్రామాలన్ని అభివృద్ధికి నోచుకోకుండా వెనుక పడ్డాయని అన్నారు. రాబోయే రోజులో నియోజకవర్గంను అన్ని రంగాల అభివృద్ధిలో ముందు ఉంచుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పున్న కైలాష్ నేత, ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మీపతి సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, అద్దెల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శుభాకాంక్షలు

## బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర నూతన బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పదవి బాధ్య తలు స్వీకరించిన పొన్నం ప్రభాకర్‌ని మంగళవారం బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ గౌడ్ హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి పూల బొకే ఇచ్చి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పానుగంటి విజయ్ గౌడ్ మాట్లాడుతూ గల్లీ నుంచి ఢిల్లీ దాకా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసినటువంటి ఉద్యమ నాయకునికి దక్కిన గౌరవం అన్నారు. ఈ యొక్క పదవి దక్కడం చాలా సంతోష కరమని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పారని దాని ప్రకారం స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను 22 శాతం నుంచి 42 శాతానికి పెంచాలని గుర్తుకు చేశారు.ర్యాంకులతో సంబంధం లేకుండా ఉన్నత విద్య చదివే బీసీ విద్యార్థులందరికీ పూర్తిగా ఫీజులను చెల్లించాల న్నారు. జ్యోతిబాపూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో బీసీలకు నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా శివ దాస వినోద్ స్వామీజీ పుట్టినరోజు వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : రంగారెడ్డి జిల్లా మంచాల మండలం చెన్నారెడ్డి గూడెంలోని శివాలయ పూజారి శివ దాస వినోద్ స్వామీజీ పుట్టినరోజు సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు, పోల అశోక్, నాగయ్య, శంకరయ్య, కోటయ్య తదితరులు ఉన్నారు.

# యాదాద్రి బ్రదర్స్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన చందు క్యాసగల్ల



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : జిల్లా పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, ప్రభుత్వ విప్‌గా నియమాకమైన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలన్నకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేసి రెండు నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో నడపాలని కోరిన అలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చందు క్యాసగల్ల ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మిరియాల ప్రకాష్‌ను పరామర్శించిన చెరుపల్లి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణానికి చెందిన సీనియర్ జర్న లిస్టు మిర్యాల ప్రకాష్ మాతృమూర్తి మిర్యాల వజ్రమ్మ ఇటీవల మృతి చెందగా సోమవారం మాజీ ఎమ్మెల్సీ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు ప్రకాష్‌ని పరామర్శించి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పేదరికాన్ని ఎదుర్కొంటూ భర్త మరణించిన తరువాత ఆరుగురు పిల్లలతో కుటుంబాన్ని ఒక గాడిలోకి తీసుకువచ్చిన తీరును ఈ సందర్భంగా ఆయన నెమరు వేసుకున్నారు. ఆయన వెంట సీపీఎం జిల్లా నాయకులు జిట్టా నగేష్ తదితరులు ఉన్నారు.

# రవాణాశాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ కిసన్మానం

## అంతటి పద్మరమేష్ గౌడ్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలం బోగారం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త రియల్టర్ అంతటి పద్మా రమేష్ గౌడ్, మంగళవారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను తన చాంబర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబొక్కేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట తదితర వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణలు పకడ్బందీగా నిర్వహించాలి

మునగాల,మేజర్‌న్యూస్:ఓటరు జాబితా సవరణలు పకడ్బందీగా నిర్వహించాలని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు.మంగళవారం మునగాల ఎంపిడిఓ కార్యాలయం లో మండల బిఎల్వోలకు ఏర్పాటు చేసిన శిక్షణ ను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు.గ్రామాల్లో ఓటు హక్కు కు అర్హాత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు నమోదు చేయాలన్నారు.చిరునామ మార్పులు, పేరు సవరణలు, అభ్యంతరాల తొలగింపులు నిర్ధేశిత ఫార్మట్ లలో నింపి పంపాలన్నారు.ఈకార్యక్రమం లో తహసిల్దార్ ,మాస్టర్ ట్రైనర్ తల్లాడ శ్రీనివాసరావు ఉన్నారు.